ప్రజాశక్తి

సోమవారం 14 నవంబర్ 2022 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పట్టని పుస్తక పఠనం!

- పుస్తకాలకు నానాటికీ తగ్గుతున్న పాఠకులు
- చదువుపై సోషల్ మీడియా ప్రభావం
- నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు
- గ్రంథాలయాలకు పూర్వవైభవం వచ్చేనా?





ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు సోమవారం నుంచి వచ్చే ఆదివారం వరకు జరగనున్నాయి. గుంటూరులో వారోత్సవాల నిర్వహణకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. వారం పాటు నిత్యం ఏదోఒక కార్యక్రమం నిర్వహిస్తారు. గుంటూరులో జిల్లా గ్రంథాలయ సంస్థలో ఈనెల 14-19 వరకు వివిధ అంశాలపై చిత్రలేఖనం, వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 97 శాఖా గ్రంథాలయాలు, 41 గ్రామీణ గ్రంథాలయాలు, 161 పుస్తక పంపిణీ కేంద్రాలు ఉన్నాయి.

గుంటూరులో జిల్లా గ్రంథాలయం, రాష్ట్ర గ్రంథాలయాలు పాఠకులకు వివిధ రూపాల్లో సేవలు అందిస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పు వల్ల ప్రజల్లో పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గింది. సోషల్ డిజిటల్ మీడియా రాక ముందు ప్రజల్లో పుస్తక పఠనం ఉండేది. గ్రామాలు, పట్టణాలు, విద్యా సంస్థల్లో ఉన్న లైబ్రరీలు పాఠకులతో కిటకిటలాడేవి. ఒక్కో పేపరు చదవడం కోసం ఎంతో సేపు ఎదురు చూసే పరిస్థితి ఉండేది. కొన్ని మ్యాగ్‌జైన్లు, ఇతర పుస్తకాలను గ్రంథాలయాల్లో చదవడం కోసం పోటీ పడేవారు. ఇప్పుడా పరిస్థితి తగ్గింది. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కోసమే విద్యార్థులు ఎక్కువగా గ్రంథాలయాలకు వెళ_న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతోంది.

పుస్తక, పత్రికా పఠనం పెంచేందుకు విద్యా సంస్థలు, విద్యా వేత్తలు చేస్తున్న కృషి సరిపోవడం లేదు. డిజిటలైజేషన్

2లో

పోరాటాలతోనే సిపిఎస్ రద్దు

సచివాలయ ఉద్యోగులూ ఉద్యమించాలి : పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సాబ్జి

సిపిఎస్ రద్దు పోరాటాల ద్వారానే సాధ్యమని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ఉద్ఘాటించారు. ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొంటూ, హక్కుల సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరులోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సిపిఎస్ ఉపాధ్యాయుల సదస్సులో సాబ్జి మాట్లాడారు. సిపిఎస్ రాష్ట్ర పరిధిలో లేదని వాదించిన వారు ఇటీవల చత్తీస్‌గఢ్, ఒరిస్సా, పలు రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల్లో సిపిఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేసి, నమ్మించి ఓట్లు

2లో

కౌలురైతు సంఘం రాష్ట్ర మహాసభ సందర్భంగా

21న భారీ బహిరంగ సభ

హాజరుకానున్న ఎఐకెఎస్ జాతీయ సహాయ కార్యదర్శి విజూకృష్ణన్, కౌలురైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నరసరావుపేట



పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఈనెల 20, 21, 22 తేదీల్లో నిర్వహించే ఏపీ కౌలు రైతు సంఘం తృతీయ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కోటప్పకొండ రోడ్డులోని ప్రజా సంఘాల కార్యాలయంలో సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు అధ్యక్షత వహించగా రాధాకృష్ణ మాట్లాడుతూ మహాసభ సందర్భంగా 21 సాయంత్రం 5 గంటలకు చిలకలూరిపేట కళామందిర్ సెంటర్లో భారీ బహిరంగ సభ ఉంటుందని, అఖిల భారత కిసాన్ సభ జాతీయ సహాయ కార్యదర్శి

2లో

ఉద్యోగుల అక్రమాలను ఉపేక్షించం



- అవినీతికి పాల్పడితే వెంటనే కఠిన చర్యలు
- సహకార సంఘాల నుంచి విరివిగా రుణాలు
- మొండి బకాయిలు 2.67 శాతమే
- ప్రజాశక్తితో డిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు

8 లో

సెలవు రోజుల్లోనూ క్లాసులు..!

సత్తెనపల్లిలోని శ్రీచైతన్య, భవిష్య పాఠశాలల్లో నిర్వహణ

డిఇఒకు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

4 లో

పెత్తందార్లను వెంటనే అరెస్టు చేయాలి

- దళిత, గిరిజన, ప్రజా సంఘాలు డిమాండ్
- అత్తలూరు సర్పంచ్ ఆత్మగౌరవ పోరాటానికి సంఘీభావంగా రౌండ్ టేబుల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.రవిబాబు

ప్రజాశక్తి -అచ్చంపేట

అత్తులూరు సర్పంచ్ బంక సరోజిని విధులకు ఆటంకం కలిగించడంతోపాటు దూషించి, దాడికి యత్నించిన పెత్తందార్లను వెంటనే అరెస్టు చేయాలని దళిత, గిరిజన, ప్రజా, సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సర్పంచ్ బంక సరోజిని ఆత్మగౌరవ పోరాటానికి సంఘీభావంగా సమావేశం మండల కేంద్రమైన అచ్చంపేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద

2లో



ఓవరాల్ ఛాంప్ విశాఖ, విజయనగరం

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ముగిసిన రెవెన్యూ ఉద్యోగుల క్రీడా, సాంస్కృతికోత్సవాలు - బహుమతి ప్రదానోత్సవం చేసిన మంత్రి ధర్మాన

వార్త మెయిన్‌లో

పెత్తందార్లను వెంటనే అరెస్టు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం నిర్వహించారు. సమావేశానికి బిసి సంఘం నాయకులు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా హక్కులు కోసం దళితులు ఇంకా పోరాడాల్సిన రావడం బాధాకరమన్నారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులకు అవమానాలు తప్పడం లేదని, ఆత్మగౌరవంతో వారి విధులను వారు నిర్వహించే పరిస్థితి లేదని ఆవేదన వెలిబుచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా వచ్చిన పదవులను గౌరవించకపోవడం పెత్తందార్ల దురహంకారానికి నిదర్శనమన్నారు. అత్తలూరు సర్పంచ్ పట్ల వివక్ష చూపిన పెత్తందారు మదమంచి సతీష్, సింగమనే నరసయ్య, పంచాయతీ కార్యదర్శి బిక్కి సుధాకర్, స్వీపర్ వెంకటకృష్ణను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి అత్తులూరు సర్పంచ్ బంక సరోజిని, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.రవిబాబు తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు జి.శేఖర్, అచ్చంపేట మాజీ సర్పంచ్ ఎస్.వెంకయ్య, గిరిజన నాయకులు బిక్కు నాయక్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఎన్.ఆశీర్వాదం, ఆర్.సాగర్, రైతు సంఘం నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు ఎస్.పెద్దశ్రీను, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ నాయకులు ఎస్.అశోక్, కె.దిబ్బయ్య, ఎం.బొబ్బిలి,వీరబాబు పాల్గొన్నారు.

21న భారీ బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి)

విజు కృష్ణన్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు ప్రసంగిస్తారని చెప్పారు. మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు వస్తారన్నారు. సాగులో కీలకమైన కౌల్దార్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రభుత్వ సాయమేమీ అందడం లేదని అన్నారు. భూ యజమాని అంగీకారంతోనే గుర్తింపు కార్డులివ్వాలనే నిబంధన వల్ల కార్డుతోపాటు రైతుభరోసా, పంట రుణాలు, పంటల బీమా, పరిహారం వంటి పథకాలూ కౌల్దార్లకు దక్కడం లేదని చెప్పారు. పంటలు అమ్ముకోవడానికీ వీలవడం లేదని, మద్దతు ధరలు రాక నష్టాల పాలవుతున్నారని వివరించారు. పలుచోట్ల కౌల్దార్లు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వీరి కుటుంబాలకైనా ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. నష్టాల నుండి బయటపడేపేలా కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేశారు. భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలివ్వాలని, ఈ-క్రాప్‌లో కౌలురైతు పేరు నమోదు చేసి పథకాలన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు టి.హనుమంతరావు, శివరామకృష్ణ, పిచ్చారావు, కె.ఆంజనేయులు, మహమ్మద్ ఖాసిం, రబ్బాని, మహేష్, బి.నాగేశ్వరరావు సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు


మాట్లాడుతున్న పత్తిపాడు గ్రంథాలయాధికారి బి. అరుణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు :నేటి నుండి 20వ తేది వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని ప్రత్తిపాడు గ్రంథాలయ శాఖ అధికారి బి,అరుణ తెలిపారు. ఆదివారం ప్రత్తిపాడు గ్రంథాలయ శాఖలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు గ్రామ సర్పంచ్ వసువర్తి రమాదేవి పాల్గొంటారని, 15వ తారీకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యా వనరుల శాఖ అధికారి సిహెచ్ రమాదేవి పాల్గొనున్నారు .విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు తమ పేర్లను ప్రత్తిపాడు గ్రంథాలయ శాఖలో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

తాడేపల్లి: 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తాడేపల్లి గ్రంథాలయశాఖ అధికారి ఎస్‌కె.నాగూర్‌బాషా తెలిపారు. దేశభక్తి గీతాలతోపాటు పుస్తకప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమానికి పాటుపడినవారిని స్మరించుకోవడం, కవిసమ్మేళనం, వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీలు, రంగవల్లి పోటీలు, డిజిటల్ గ్రంథాలయంపై అవగాహన చర్చ నిర్వహించబడతాయని తెలిపారు. వారం రోజులపాటు జరిగే ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు.

పెదనందిపాడు: పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ నిర్వాహకురాలు పగడాల సుభాషిని తెలిపారు.నేటి నుంచి విద్యార్థులకు వారం రోజుల పాటు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్, గేరా గణేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు రూరల్: నేటి నుంచి నిడుబ్రోలు గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథాలయాధికారి సిహెచ్ సుబ్రహ్మణ్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని వివరించారు.

పోరాటాలతోనే సిపిఎస్ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

వేయించుకున్న తర్వాత అవగాహన లేదని చెప్పటం బాధ్యతా రాహిత్యానికి నిదర్శమన్నారు. జగన్ ప్రభుత్వం లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల్ని మోసం చేసిందని, సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, క్రమం తప్పకుండా డిఎలు విడుదల వంటి ఒక్క హామీనీ నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 1.80 లక్షల మందితోపాటు, తాజాగా సిపిఎస్ పరిధిలోకి వచ్చిన సచివాలయ ఉద్యోగులందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఇప్పటి దాకా వచ్చిన హక్కులన్నీ పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని గుర్తుంచుకోవాలన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ ఇప్పటికే సిపిఎస్ రద్దుకు కార్యాచరణ ప్రకటించారని, అన్ని జిల్లాల్లో సదస్సులు జరుగుతున్నాయని, త్వరలో పాదయాత్రలు జరుగుతాయని, జనవరిలో పోరు గర్జన నిర్వహిస్తామని వివరించారు. జిల్లా అధ్యక్షులు ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం హామీని నిలబెట్టుకొని చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. సదస్సులో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు, సిపిఎస్ కన్వీనర్ ఆదినారాయణ ప్రసంగించారు.

టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు మృతి

ప్రజాశక్తి- మేడికొండూరు


నివాళులర్పిస్తున్న తెనాలి శ్రావణ్‌కుమార్

టిడిపి సీనియర్ నాయకులు ముప్పెర నాగరాజు (50) శని వారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మండ లంలోని డోకి పర్రులోని ఆయన నివాసంలో నాగరాజు భౌతికాయానికి టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. నాగా రాజు భార్య, పిల్లలను పరామర్శి ంచారు. పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సానుభూతి తెలిపారు. నాగరాజు పార్టీకి అంకితభావంతో పని చేశాడని అన్నారు. కార్యక్రమంలో నార్నే శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిఇసి సభ్యులు జి. సాంబశివరావు, మాజీ ఎంపిపి ఎం. సుబ్బారావు, టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

పట్టని పుస్తక పఠనం!

(మొదటి పేజీ తరువాయి)

వల్ల పఠనాసక్తి తగ్గుతోంది. గ్రంథాలయాల నుంచి నవలలు, సినిమా మ్యాగ్‌జైన్లు, చందమామ, కథలు, సాహిత్యం తదితర పుస్తకాలు క్రమంగా కనమరగువుతున్నాయి. తాజాగా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 250 డిజిటల్ లైబ్రరీ భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి సచివాలయం పరిధిలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

జిల్లాలో ఉన్న గ్రంథాలయాల్లో 11,93,516 పుస్తకాలు ఉండగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 73,478 పుస్తకాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా 30.53 లక్షల మంది గ్రంథాలయాలను సందర్శిస్తున్నారని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సి.హెచ్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. దాదాపు ఆరు లక్షల మంది ఏటా పాత పేపర్లు, పుస్తకాలను పరిశీలించేందుకు వస్తుంటారని చెప్పారు. 2000 సంవత్సరం నుంచి ప్రధాన దినపత్రికలన్నీ బైండింగ్ చేసి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. జిల్లాలో 50 లక్షల మంది జనాభా ఉండగా వీరిలో వయోజనులు 36 లక్షల మంది ఉన్నారు. 60 నుంచి 70 శాతం మంది అక్షరాస్యులు ఉండగా దాదాపు 20 లక్షల మందికి పైగా చదువుకున్న వారున్నారు. వీరిలో ఏడాదికి ఒక్కసారి కూడా లైబ్రరీలకు వెళ్లని వారు ఎంతో మంది ఉన్నారంటే అతిశయోక్తి లేదు.

విద్యార్థులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎక్కువగా గ్రంథాలయాలకు వెళ్తున్నారు. వీరితో పాటు నిత్యం పత్రికలు చదవడానికి అలవాటు పడిన వారు ఎక్కువ మంది వెళ్తున్నారు. పత్రికలు, మ్యాగ్‌జైన్లు చదివే వారిలో సాధారణంగా 25 నుంచి 40 ఏళ్ల లోపు వారు చాలా తక్కువ మంది ఉంటున్నారని అధికారులు చెబుతున్నారు. వయోజనుల్లో పఠానసక్తిని పెంపొందిచేందుకు పత్రికలు, విలువైన గ్రంథాల ప్రాధాన్యతను మేథావులు వివరించాల్సి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జగనన్న కాలనీలంటూ మోసం

పలుచోట్ల జనసేన ఆధ్వర్యంలో ఆందోళనలు


తుళ్లూరు

అడవి తక్కెళ్లపాడులో నిరసన

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి: గత ప్రభుత్వాలు నిర్మించిన ఎక్కువ ఇళ్లను ఇప్పటివరకు లబ్ధిదారులకు అప్పగించకపోవడం దారుణమని జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు విమర్శించారు. ఆదివారం పార్టీ నాయకులతో కలసి ఆయన అడవి తక్కెళ్లపాడులోని టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్లను ప్రజలకు అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు అంటూ నినాదాలుచేశారు. జనసేన నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల :జగనన్న కాలనీలంటూ ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని జనసేన రాష్ట్ర కార్యదర్శులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, నాయబ్ కమాల విమర్శించారు. ఆదివారం 'జగనన్న ఇళ్లు - పేదలకన్నీళ్లు'లో భాగంగా మండలంలోని గోళ్లపాడు, ముప్పాళ్ళ, చాగంటివారిపాలెం, దమ్మాలపాడులో జగనన్న కాలనీలను జనసేన నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నియంతలా పాలిస్తోందని, ఊళ్లకు దూరంగా ఉన్న, ఎందుకూ పనికిరాని స్థలాలను వైసిపి నాయకులు తక్కువ ధరకు కొని వాటిని తిరిగి ప్రభుత్వానికి ఎక్కువ ధరకు ఇచ్చారని, వాటినే జగనన్న కాలనీలంటూ జనాల్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆయా కాలనీల్లో సమస్యలపై నిలదీస్తే కేసులు పెట్టిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలంతా వ్యతిరేకంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు టి.భవన్నారాయణ, ఎస్.పవన్, ఎన్.నాగేశ్వరరావు, పి.బుజ్జి, సర్పంచ్ కె.ఏడుకొండలు, ఎస్.రాజు, ప్రసాద్, కోటేశ్వరరావు, టి.లక్ష్మీ, ఎస్.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



ముప్పాళ్ల

మాకన్నీ బాగానే ఉన్నాయి...

మంగళగిరి:మంగళగిరి పట్టణంలో 1728 టిడ్కో ఇళ్ల పరిశీలనకు వెళ్లిన జనసేన నాయకులకు ప్రతిస్పందన ఎదురైందని, ఇళ్లల్లో నివాసం ఉంటున్న మహిళలు మాట్లాడుతూ... తమకు ఇబ్బందులేమీ లేవని, వసతులన్నీ కల్పించారని చెప్పారు. ఈ క్రమంలో నాయకులు, మహిళలకు మధ్య వాదన పెరుగుతుండడంతో గమనించిన పోలీసులు సర్ది చెప్పారు.

తుళ్ళూరులో జనసేనికుల ధర్నా

తుళ్లూరు:మండలంలోని ఐనవోలులో టిడ్కో గృహ సముదాయాల వద్ద జనసేన మండల అధ్యక్షులు యర్రగోపు నాగరాజు, కార్యకర్తలు ధర్నా చేశారు. నాగరాజు మాట్లాడుతూ ఐనవోలులో 704 ఇళ్లను నిర్మించారని, అందులో 4 గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఉండగా, ఐనవోలుకు చెందినవారు. 99 మంది ఉన్నారని చెప్పారు. వీరంతా అప్పులు చేసి లబ్ధిదారుని వాటాగా రూ.లక్ష, రూ.50 వేలు చొప్పున ప్రభుత్వానికి మూడున్నరేళ్ల కిందటే చెల్లించారని చెప్పారు. అప్పులకు వడ్డీలు పెరుగుతున్నా ఇళ్లు మాత్రం దక్కలేదని, మండిపడ్డారు. ఇళ్లను తక్షణమే అప్పగించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాలకాయల కృష్ణయ్య, శివ, బేతు సురేంద్ర పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలే లేవ్..!

దుగ్గిరాల :స్థానిక జగనన్న కాలనీని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఇక్కడ జనవాసం లేదు, విద్యుత్, రోడ్డు, నీటి సదుపాయం లేదని విమర్శించారు. వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తోందన్నారు. మండల అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, నాయకులు బి.విజయ్‌శేఖర్, బి.కోమలి, ఎం.మారుతీరావు, ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గుంటూరు, పల్నాడు





లారీ ఢీ కొట్టి మహిళ దుర్మరణం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని తిమ్మాపురం జాతీయ రహదారిపై ఒంగోలు నుండి విజయవాడ వెళుతున్న లారీ బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మహిళ మృతి చెందింది. స్థానిక కృష్ణ గంగ స్పినింగ్ మిల్లులో ద్రౌపతి బాతారా (63) పని చేస్తోంది. ఒరిస్సాలోని రాయగడ జిల్లా కుదుగోళం గ్రామానికి చెందింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి. రాంబాబు తెలిపారు.

ఈతకు వెళ్లి యువకుడి గల్లంతు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు గుంటూరు ఛానల్ లో ఈతకు వెళ్లి నగరానికి చెందిన యువకుడు హుస్సేన్ గల్లంతయ్యాడు. ఆదివారం సెలవు దినం కావడంతో హుస్సేన్ తన ఇద్దరి స్నేహితులతో కలసి సరదాగా ఈత కొట్టేందుకని గుంటూరు ఛానల్ కు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండటంతో హుస్సేన్ నీట మునిగి గల్లంతు కాగా, మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. గల్లంతైన యువకుడు హుస్సేన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

పురుగు మందు తాగిన మృతి

ప్రజాశక్తి -పెదకూరపాడు

మండలం లగడపాడు గ్రామానికి చెందిన మందడపు జోసఫ్ తంబి అనారోగ్య సమస్య కారణంగా ఈ నెల 1వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు కూరపాడు ఎస్ఐ కృష్ణారావు తెలిపారు. అమరావతి, సత్తెనపల్లి హాస్పటల్లో చికిత్స పొంది మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు జిజిహెచ్ లో చేరి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తండ్రి మస్తాన్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సమాజ హితవు కోరి పనిచేయటమే ఐక్యవేదిక లక్ష్యం

ప్రజాశక్తి -తెనాలి

సమాజ హితవు కోరి పనిచేయటమే ఐక్యవేదిక లక్ష్యమనిఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక సీతారామ కల్యాణమండపంలో ఐక్యవేదిక మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు కొండమడుగుల రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం, రాజ్యాంగం, గ్రామసభలు వంటివి పౌరులు ఏ విదంగా ఉపయోగిం చుకోవాలని ఐక్యవేదిక ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం నాగార్జున మాట్లా డుతూ గ్రామసభ అంటే ఏమిటి, దానిలో ప్రజల పాత్ర కూడా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు గ్రామ సభల్లో నిర్ణయాలు ప్రజామోదంతోనే జరగాలన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కోట ప్రసాద్, సమన్వయ కార్యదర్శి కౌతవరపు ప్రసాద్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు జగన్ మోహనరావులు ప్రసంగించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావూరి శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శీర్ల లాల్‌చంద్, కోశాధికారిగా దివ్వెల పద్మావతి, ఉపాధ్యక్షులుగా బి.బ్రహ్మానందరెడ్డి,కార్యదర్శులుగావై.అంజిరెడ్డి, వి.ప్రేమ్ సాగర్, కె.వీరయ్య, టి.సాయిమణికంఠ, ప్రశాంతిలు ఎన్నికయ్యారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి-వినుకొండ



మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్ న్యాయవాదులతో కలిసి స్థానిక ఎన్ ఎస్ పి కాలనీలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం ఫర్ గర్ల్స్ స్కూల్‌లో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు అరే సామ్రాజ్యం అధ్యక్షత వహించారు.విద్యా హక్కు చట్టాల గురించి ప్రత్యేకంగా పోస్కో యాక్ట్,దిశ యాక్ట్, గురించి న్యాయవాదులు వివారించారు. ఇప్పటి నుండే విద్యార్థులు క్రమశిక్షణ, సమయ పాలన, అంకితభావం కలిగి ఉండాలని న్యాయవాదులు సూచించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని, ఇప్పటి నుండి భవిష్యత్తు కు పునాది వేసుకోవాలని అన్నారు. ప్రాథమిక స్థాయి నుండి చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని, చట్టాలను గౌరవించాలని చెప్పారు. అరే సామ్రాజ్యం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకొని అందరూ బాగా చదువుకోవాలని మంచి నడవడిక క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు. అనంతరం హాస్టల్ ను, వంటగదిని, పరిశీలించిన న్యాయమూర్తి విద్యార్థులకు ప్రతిరోజూ అందిస్తున్న మెనును పరిశీలించారు. సదస్సులో పి వి రమణారెడ్డి, కె.చెన్నకేశవరెడ్డి,పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, ఎ.మహేశ్వరరెడ్డి, సీనియర్ , జూనియర్ న్యాయావాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీట్ విద్యార్థికి స్కాలర్‌షిప్పు అందజేత

ప్రజాశక్తి-వినుకొండ

నియోజక వర్గంలోని బొల్లాపల్లి మండలం రాజా నాయక్ తండా గ్రామానికి చెందిన విద్యార్థిని జరపల అశ్వని 2022సం" నీట్ లో 458 మార్కులు సాధించి గుంటూరు మెడికల్ కాలేజీలో సీటు సాధించడం అభినందనీయమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు స్కాలర్‌షిప్పును అందజేశారు. జీ.వి ఆంజనేయులు మాట్లాడుతూ అశ్వని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు,వినుకొండ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు టిడిపి సీనియర్ నాయకులు పెసల వెంకట నారాయణ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థినికి స్కాలర్‌షిప్పు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు

బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

బాల్య వివాహాలు చట్ట వ్యతిరేక మైనవని మండల న్యాయ సేవాధికార కమిటి చైర్మన్ డి.నాగవెంకట లక్ష్మీ అన్నారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కస్తూర్బా బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాలొన్న ఆమె మాట్లాడుతూ బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అపరిచిత వ్యక్తుల పరిచయం అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. వసతి గృహంలోని వసతుల గురించి విద్యార్థులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు చట్టాల గురించి వివరించారు. సదస్సులో ఏజిపి షేక్ బాల్ సైదా, న్యాయవాదులు బి.లక్ష్మీ కోటేశ్వరరావు, బి.అమర్‌నాయక్ పాల్గొన్నారు .



సదస్సులో విద్యార్థినులకు వివిధ అంశాలపై వివరిస్తున్న మండల న్యాయ సేవాధికార కమిటి చైర్మన్ డి.నాగవెంకట లక్ష్మీ

పేదలకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-వినుకొండ

సంపాదనలో ఎంతో కొంత పేదలకు ఖర్చు చేసి సేవ చేయాలన్న భావనతో తన తల్లి సన్నేగంటి హనుమాయమ్మ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆమె కుమారుడు సన్నేగంటి కోటేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న దేవాలయం చర్చ్ ఆవరణలో ఆది వారం యాచకులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవాలయం చర్చి ఫాదర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ ఐ సి కోటే శ్వరరావు మాట్లాడుతూ, ప్రతి ఏడాది చలికాలంలో యాచ కులకు రగ్గులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించ నున్నట్లు పేర్కొన్నారు. గతవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఎన్ఎస్పీ కాలనీలోని సాయిబాబా ఆలయం వద్ద సుమారు వందమందికి రగ్గులు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - తాడికొండ

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ జి.శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని గుర్తించి ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ నరసింహులు ఈ దాడు లలో పాల్గొన్నారు. సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టు పక్కల, ఇళ్ల మద్య, తాడికొండ గాంధీ పార్క్, బీఎస్ఎస్బీ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రోడ్ల పక్కన మద్యం తాగే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



ఎన్నారై వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని చినకాకానిలో ఉన్న ఎన్నారై ఆసుపత్రి వద్ద ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళగిరి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని రాంగ్ రూట్లో వస్తున్న ఆటో ఢీ కొట్టింది. క్షతగాత్రులను 108 ద్వారా గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.

ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి

ప్రజాశక్తి-మాచర్ల

ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ ను ప్రకటించి వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కె.కష్ణారావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అధితిగా పాల్గొన్న కె.బసవలింగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ ప్రకటించక పోగా కౌన్సెలింగ్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ సిపార్సు బదిలీల చేస్తున్నట్లు వార్తలు రావడం సాధారణ ఉపాధ్యాయులలో మంచి ఖాళీలు ఉండవని ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే బదిలీల షెడ్యూల్ ప్రకటిస్తే అక్రమ బదిలీలకు తెరపడుతుందన్నారు.



కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-నరసరావుపేట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, తమిళనాడు గవర్నర్ గా ఇలా ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి కొణిజేటి రోశయ్య అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఆదివారం స్థానిక శివుని బొమ్మ సెంటర్‌లో కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాయితి, క్రమశిక్షణ, చాకచక్యంగా విమర్శలు చేయడం రోశయ్యకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు,ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,అన్నా రాంబాబు, పర్యావరణ పరిరక్షణ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్ర శేఖర్ పాల్గొన్నారు.



వికలాంగ రైతుకు ట్రాక్టర్ అందజేత

ప్రజాశక్తి-వినుకొండ

తానా ఫౌండేషన్ ఇండియా, టీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శావల్యాపురం మండలం కొత్తలూరుకు చెందిన వికలాంగ రైతు పాలడుగు శ్రీనివాసరావుకు ట్రాక్టర్ అందజేశారు. 'రైతు కోసం తానా' కార్యక్రమం లో భాగంగా సన్న కారు రైతుల సహాయార్థం ఈ సాయమందించారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు చేతుల మీదుగా సదరు రైతుకు అందజేశారు. ఎన్ఆర్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షులు, టీమ్ ఫౌండేషన్ ఫౌండర్ అబ్బూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పి.నాగేశ్వరరావు, ఎం. సుబ్బారావు, పి.వెంకట నారాయణ, ఎ.రామయ్య పాల్గొన్నారు.



నాగార్జున కొండలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రం నాగార్జున కొండను ఆదివారం భారీ సంఖ్యలో పర్యాటకులు సందర్శించారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు నాగసిరి, శాంతి సిరి లాంచీలలో కొండకు వెళ్లారు. అక్కడ మ్యూజియంలోని బుద్ధుడి ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు,9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం,అశ్వమేధ శాల, స్నానాల గట్టు, బోధివృక్షంను పర్యాటకులు తిలకించారు. అనంతరం పచ్చని కొండల మధ్య ఉన్న అనుపు, యాంపి స్టేడియం, అశ్వమేధ యగ్నశాల, శ్రీరంగనాథ స్వామి దేవాలయం, ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు. శని, ఆదివారాల్లో కొండను పర్యాటకులు భారీగా సందర్శించారు. దీనితో రెండు రోజుల్లో లాంచీ స్టేషన్ కు రూ. 1,46,000 ఆదాయం సమకూరింది.

సెలవు రోజుల్లోనూ క్లాసులు..!

- సత్తెనపల్లిలోని శ్రీచైతన్య, భవిష్య పాఠశాలల్లో నిర్వహణ
- నిలదీసిన ఎస్ఎఫ్ఐ నాయకులు - డిఇఒకు ఫిర్యాదు





ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆదివారం సెలవు రోజున పాఠశాలలు నడుపుతున్నారని సత్తెనపల్లిలోని విద్యార్థులు భారత విద్యార్థి సంఘం (ఎస్ఎఫ్ఐ) నాయకులకు ఫోన్ చేసి తెలుపగా ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీ చైతన్య, భవిష్య పాఠశాలలకు వెళ్లారు. సెలవు రోజున పాఠశాలలు నిర్వహించడం చట్ట విరుద్ధమని చైతన్య యాజమాన్యాన్ని నిలదీయడంతో వెంటనే విద్యార్థులను ఇంటికి పంపించారు. ఈ విషయమై స్థానిక విద్యాశాఖాధికారికి ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానిక భవిష్య పాఠశాలలో కూడా తరగతులు నిర్వ హిస్తున్నారని తెలిసి అక్కడకు ఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లారు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ని ప్రశ్నించగా, రెండో శనివారం రోజున కూడా పూర్తిగా పాఠశాల నడిపామని, గత ఇరవైమూడేళ్లుగా ప్రతి ఆదివారం, రెండో శనివారం పాఠశాలను నిర్వహిస్తున్నామని బదులిచ్చారు. ఇంతవరకు ఎవరూ తమను అడగలేదని, 'మీరెవరు అడగడానికి? అంటూ దురుసుగా సమాధానమిచ్చారు. ఇదే విషయమై జిల్లా విద్యాశాఖాధికారికి తెలుపగా, స్థానిక విద్యాశాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయమై ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కోట సాయికుమార్ మాట్లాడుతూ ఇంత బహిరంగంగా నిబంధనలు, చట్టాలు ఉల్లంఘిస్తున్నా గాని విద్యాశాఖ నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. విద్యాశాఖాఅధికారులు ప్రైవేటు యాజమాన్యాలతో కుమ్మక్కై వారికి కొమ్ముకాస్తున్నారన్నారు. పల్నాడు జిల్లాలోని దాదాపు ప్రతి మండలంలోనూ సెలవురోజుల్లో, పండుగ రోజుల్లో కూడా పాఠశాలలు నిర్వహించి విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి, నిబంధనలు అతిక్రమించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘం ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతుందని, కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విద్యార్థి, యువజన సంఘం నాయకులు ఆంజనేయరాజు, జడ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'లో అవినీతిపై విచారణ చేయండి

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని అన్నారంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక భగత్‌సింగ్ భవన్‌లో గోవింద మస్తాన్‌రావు అధ్యక్షతన మండల వ్యవసాయ కార్మిక సంఘం ఈ మేరకు తీర్మానం చేసింది. వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న ఉపాధి తదితర సమస్యలపై రాబోయే కాలంలో మండ లంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని మహాసభ నిర్ణయించింది. ముఖ్య అతి థిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సం ఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి మాట్లాడుతూ అన్నారంలో నిజాయతీగా పనిచేసే ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించలేదని, అధి కార పార్టీ అనుయాయులు, ఉద్యోగులు కుమ్మక్కై రూ. 80 లక్షలు కాజేసినట్లుగా గతంలో కూడా వార్తలు వచ్చాయన్నారు, గ్రామంలోని ఉపాధి కూలీలు కూడా చెబుతున్నారని అన్నారు. కనుక, ఈ వ్యవహారంపై విచారణ జరపాల్సిన అవసరం ఉందంటూ ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయం గిట్టుబాటు కాక లక్షలాది ఎకరాల భూమి ఏ పైరు వేయకుండా పడవుగా మారుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యంగా మండలం లో మూడోవంతు భూమి దాదాపు 12 ఎకరాల సాగుభూమి ఏ పైరు వేయకుండా పడవుగా మారిందని, ఫలితంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి కరువైందని అన్నారు. ఈ పరిస్థితుల్లో మం డలంలోని వ్యవసాయ కూలీలందరికీ ఉపాధి హామీ పథకాన్ని కుటుంబానికి రెండు వందల రోజులు చొప్పున అమలు జరిపి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరా రు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కామినేని రామారావు మాట్లాడుతూ మం డలంలో వ్యవసాయంలో పని దినాలు తగ్గిపోయినందు వల్ల కూలీలకు పనులు దొరక్క దూరప్రాంతాలకు వలసలు వెళుతున్న వారి సంఖ్య రెట్టింపు అయిం దన్నారు. సిఐటియు మండల కార్యదర్శి సరికొండ వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ వ్యవసాయ కూలీ కుటుంబాల్లో పది శాతం పురుషులు తాగుడికి బానిసలై కుటుంబాలకు భారంగా తయా రయ్యారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఇరవై వేల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని, వీరందరినీ సంఘటితం చేయాలంటే సంఘ నిర్మాణం ఎంతో అవసరమన్నారు. ప్రతి గ్రామంలో సంఘ సభ్యత్వం చేర్పించి, కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. తద్వారా సమస్యలపై పనిచేయడం తేలకవుతుందని కార్యకర్తలకు వివరించారు. అనంతరం కూచిపూడి సాంబశివరావు బత్తుల బాలకోటయ్యలు అధ్యక్ష, కార్యదర్శులుగా ఆరుగురితో మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకుల ధూపం సుభాష్ చంద్రబోస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రొంపిచర్ల మండల వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో మాట్లాడుతున్న నాయకులు

ప్రముఖ న్యాయవాది లక్ష్మీకాంతారావు మృతి

ప్రజాశక్తి - నరసరావుపేట

సిపిఐ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది చేకూరి లక్ష్మీకాంతా రావు (91) అనారోగ్యంతో విజయవాడ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. స్థానిక రామిరెడ్డిపేటలోని నివాసం నుండి సోమవారం ఆయన అంతిమ యాత్ర నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాంతారావు మృతదేహానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు వై. రాధాకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాయకులు కామినేని రామారావు, పిచ్చారావు, పెద్దిరాజు, రబ్బాని తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీ కాంతారావు మృతి పట్ల సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన మృతి ఉద్యమాలకు తీరని లోటన్నారు. కాంతారావు మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ మర్రి పెద్దయ్య, డాక్టర్ కోడెల శివరాం, జనసేన ఇంచార్జ్ సయ్యద్ జిలాని, సిపిఐ నాయకులు ప్రముఖ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. కాంతారావు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి సంతాపం తెలిపారు.

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఖమ్మం జిల్లా ఇల్లందులపాడులో కాంతారావు జన్మించారు. ప్రాథమిక,పాఠశాల విద్యను తెలంగాణ రాష్ట్రంలో అభ్యసించారు. న్యాయవాది వృత్తిపై మక్కువతో మద్రాసులో న్యాయ విద్యను అభ్యసించారు. నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం ముత్తనపల్లికి చెందిన అభయ ప్రదాంబను ఆయన వివాహం చేసుకొని నరసరావుపేటలో స్థిరపడ్డారు. 1960లో నరసరావుపేట బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. ప్రముఖ కమ్యూనిస్టు నేతలు పుచ్చలపల్లి



సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో వామపక్ష ఉద్యమాల పట్ల ఆకర్షితులై అనేక కమ్యూనిస్టు ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. 2018లో కాంతారావు భార్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

సిఐటియు వినుకొండ మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-వినుకొండ



పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కోసం కార్మికులు సంఘటితంగా పోరాడాలని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి అన్నారు. స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో ఆదివారం సిఐటియు వినుకొండ మండల మహాసభ పెనుమాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ 18, 19 తేదీల్లో వినుకొండలో జరిగే పల్నాడు జిల్లా సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు వినుకొండ రూరల్ మండలం గౌరవ అధ్యక్షులుగా పెనుమాల వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా కె.జ్యోతమ్మ, ఉపాధ్యక్షులుగా నాగేంద్రం, ప్రధాన కార్యదర్శిగా జి.ఆంజనీకుమారి, సహాయ కార్యదర్శిగా టి.నాగమణి, కోశాధికారిగా బాలనాగమ్మ, ఆరుగురు సభ్యులతో కమిటీ ఎన్నిక జరిగింది.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు

కోలాహలంగా వివిఐటి బాలోత్సవం

- జానపద నృత్యాలు, నాటికలు , సంగీతాలతో సందడి
- సామాజిక దృక్పథాన్ని వెలికితీసేలా ప్రదర్శనలు
- బహుమతుల ప్రధానోత్సవంలో ఏపీ విద్యామండలి చైర్మన్ హేమ చంద్రారెడ్డి , ఎమ్మెల్సీ కె.ఎస్ .లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

వివిఐటి బాలత్సోవ్-2022 రెండో రోజు కోలాహలంగా జరిగాయి. చిన్నారుల కేరింతలతో సందడి నెలకొంది. 280 పాఠశాలల నుండి 4వేల మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో భాగంగా జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం తదితర అంశాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 350 జానపద నృత్యాలు వేదికల వద్ద సందడి సాగాయి. బాలబాలికలచే ప్రదర్శించిన 54 నాటికలు చిన్నారులకు సమాజం పట్ల వున్న దృక్పధాన్ని సామాజిక అవగాహనను వెలికితీసే విధంగా సాగాయి. సమాజానికి హితవు పలికే విధంగా విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలోని సృజనాత్మకతను వెలికితీసాయి. పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అనుభవాల మార్పిడి కోత్తధనం నేర్పించటానికి ఉపయోగపడేలా న్యాయ నిర్ణేతలు ప్రత్యేక బోధనలు చేసారు. వాయిద్య సంగీతంలోని రాగ ప్రధానం, తాళ ప్రధానం, ఆహుతులను ఆకట్టుకున్నాయి. రెండో రోజు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఎమ్ఎల్సి. లక్ష్మణరావు ముఖ్య అతిధులుగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందదేశారు. ఆర్థిక కారణాల వలన మానవ సంబంధాలు ఏవిధంగా దెబ్బతింట ఎన్నాయో తెలియచేస్తూ పిన్నమనేని మృత్యుంజయరావు రచించిన "ఆస్తికలు" నాటిక ప్రదర్శన విద్యార్థులు, ఉపాధ్యయులు, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



మాట్లాడుతున్న స్పీచ్ థెరపిస్ట్ రెబ్బ మోహన్‌కుమార్

మాటలు, వినికిడి సమస్యలపై ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

2 నుంచి 3 ఏళ్ల లోపు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను తల్లిదండ్రులు గమనించకపోతే వారి నూరేళ్ల జీవితం అవస్థల పాలు చేసినవారవుతారని స్పీచ్‌థెరపిస్ట్, మై వాయిస్ మల్టీ రిహాబిలిటేషన్ నిర్వాహకులు రెబ్బ మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక భగత్‌సింగ్ బొమ్మ వద్ద గల సాయి స్వర్ణ కాంప్లెక్స్‌లో వారం రోజుల పాటు నిర్వహించే ఉచిత స్పీచ్ థెరపి, వినికిడి పరీక్షల కేంద్రాన్ని బాలల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాటలు ఆలస్యంగా రావడం, వినికిడి సమస్య, ఆటిజం ఏడిహెచ్‌డి ప్రవర్తన లోపం చదువులో లోపం గల పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించి వెంటనే నిపుణులను సంప్రదించాలని కోరారు.ఈ నెల 20వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సైకాలజిస్ట్ కె రమణ, ఆడియాలజిస్ట్ వాసు, స్పీచ్ థెరపిస్ట్ యమున, స్పెషల్ ఎడ్యుకేటర్ హైమావతిలు మొదటి రోజు 200 మందికి పరీక్షల నిర్వహించి సలహాలు అందజేశారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఆర్థిక రంగ విశ్లేషకులు డి. పాపారావు

ఆర్థిక వ్యవస్థ పతనం దిశలో ప్రపంచ దేశాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్థిక వ్యవస్థ పతనం దిశలో ప్రపంచ దేశాలు ఉన్నాయని ప్రముఖ ఆర్థిక రంగ విశ్లేషకులు డి. పాపారావు అన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం కొరటాల సత్యనారాయణ సమావేశ మందిరంలో కామ్రేడ్ పురుషోత్తమ రాజు 19వ వర్ధంతి సభ నిర్వహించారు. సభలో అంతర్జాతీయ పరిస్థితులు 'భారతదేశ ఆర్థిక స్థితి- గతి, గమనం' అంశంపై సిహెచ్ శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాపారావు మాట్లాడుతూ 1979-80 సంవత్సరం వరకు అమెరికా బ్రిటన్‌లతోపాటు ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షేమ రాజ్యం అమలులో ఉండేదని 80 దశకంలో పెట్రోలియం ధరలు పెరగటం ద్వారా మధ్య రాజ్యంలో ద్రవ్యోల్బణం పెరిగి సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. ప్రపంచ దేశాలతో పాటు భారతదేశంలోని ఆర్థిక విధానాలు, ఆర్థిక అభివృద్ధి పేరుతో జరుగుతున్న ప్రచారాలు నీటి బుడగ లాంటివేనని విశ్లేషించారు. 'లౌకికవాదం- తాత్వికత పరిణామ క్రమం'పై ఎన్‌వి.నరసింహారావు అధ్యక్షతన డాక్టర్ వి.అంజిరెడ్డి ప్రసంగించారు. 'ప్రపంచీకరణ- మతం' అంశంపై జన సాహితీ అధ్యక్షులు కామ్రేడ్ దివి కుమార్ ముఖ్యవక్తగా మాట్లాడగా సభకు బి.విజయభాస్కరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మెమోరియల్ ట్రస్టు ఉపాధ్యక్షులు పి.పోలేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు కామ్రేడ్ పురుషోత్తమ రాజు మెమోరియల్ ట్రస్టు కార్యవర్గ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నేటి నుంచి అతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి

బాలల దినోత్సవం సందర్భంగా అంర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి బొల్లిముంత కృష్ణ చెప్పారు. స్థానిక వివేక విద్యాసంస్థల ఆవరణలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన చలనచిత్రోత్సవాన్ని ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభిస్తారన్నారు. సొసైటీ గౌరవాధ్యక్షులు, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధ్యక్షతన జరిగే ప్రారంభ సభలో బాలనటులు



వివరాలు వెల్లడిస్తున్న వీరానారాయణరావు, బొల్లిముంత కృష్ణ

ప్రేమ్‌కమల్, భానుప్రకాష్, సినీ దర్శకులు చిత్తరంజన్, సురేష్ పాల్గొంటారన్నారు. తొలి ప్రదర్శనగా ఉదయం 11 గంటలకు చైనా వారి విరల్ బిగ్ సోల్జర్, మధ్యాహ్నం 1 గంటకు దక్షణ కొరియా వారి డాగ్స్, 3 గంటలకు హిందీ సినిమా హమ్ ఔఆర్ ఆప్ చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన చిత్రోత్సవాలను తిలకించేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యా యులు సహకరించాలని కోరారు. సమాజంలో విద్యార్థుల పాత్ర, కుటుంబ వ్యవస్థ, సమాజ పోకడ తదితర సందేశాలతో పదిరోజుల పాటు చిత్రోత్సవాలు జరుగుతాయన్నారు. చలనచిత్రోత్సవాల ప్రదర్శనపై ఉపాధ్యాయులు 9959431235లో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో డివిఎల్ సోమయ్యశాస్త్రి పాల్గొన్నారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికురాలు

ప్రమాదానికి గురైన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఆటో ప్రమాదంలో గాయపడిన విట్ కాలేజీ హౌస్ కీపింగ్ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారి కుటుంబాలను విట్ యాజమాన్యం ఆర్థికంగా ఆదుకోవాలని సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజులు కోరారు ఆదివారం సాయంత్రం విట్ కాలేజీలో పనిచేసి తిరిగి వస్తున్న తుళ్లూరుకి చెందిన హౌస్కీపింగ్ కార్మికులు రాయపూడి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడగా వారిని తుళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే నేతాజీ రవి, భాగ్య రాజులు తుళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.కార్మికులకు మెరుగైన వైద్యం కోసం గుంటూరు జనరల్ హాస్పిటల్‌కి తుళ్లూరు వైద్యాధికారులు తరలించారు. ఆటో ప్రమాదంలో గాయపడిన వారిలో కంభంపాటి నందిని, మేరీగ సౌజన్య, పాబత్తుల సునీత, కంతేటి చంద్రకళ ,మేకల దుర్గ, బోధల చంటిలు ఉన్నారు. వీరికి మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు నాయకులు కోరారు.


పుస్తకాన్నిఆవిష్కరిస్తున్న పాపినేని శివశంకర్ , తదితరులు

వర్ధమాన సాహితీవేత్తలకు స్ఫూర్తి వశిష్ట

'ఆకు రాలిన చప్పుడు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

అభ్యుదయ, భావ యువ కవి శ్రీ వశిష్ట సోమేపల్లి అని ఆయన రచనలు తెలుగు సాహిత్య లోకాన్ని కొత్త పుంతలు తొక్కిస్తూ వర్తమాన సాహితీవేత్తలకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మీపురం కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో శ్రీ వశిష్ట సోమేపల్లి రచించిన 'ఆకురాలిన చప్పుడు ' పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రకృతి, రైతుల ఆక్రందన, అబలలపై అత్యాచారాలు, విధ్వంసం, వలస కూలీలువంటి కవితలు ద్వారా తన మొదటి ప్రచురణ ద్వారా తనలోని సామాజిక దృక్కోణాన్ని ఆవిష్కరించాడని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ , సాహిత్య శిల్పి వెంకటసుబ్బయ్య ప్రసంగించారు. సాహితి వేత్తలు చలపాక ప్రకాష్, అనిల్ డ్యాని, ఎం. హైమావతిలు పుస్తకాన్ని విశ్లేషించారు. సభకు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్ఎం సుభాని స్వాగతం పలుకగా సాహితివేత్తలు రావెల సాంబశివరావు, డాక్టర్ విజయ్ కోగంటి, డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి, నానా,సాహితీవేత్తలు, సోమేపల్లి కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఎంపీలకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - అమరావతి

పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని ఆర్‌ఎంపిలకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో వైష్ణవి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు డాక్టర్ తిరుమల నరేష్ మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో విశేష అనుభవం కలిగిన వైద్య బృందంచే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు వైష్ణవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో లభించనున్నట్లు చెప్పారు. గుండెకు సంబంధించిన, జనరల్ మెడిసిన్ వైద్య సేవలు, 24 గంటల ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్, డయాగ్నస్టిక్, ఫార్మసీ సౌకర్యం ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని అవసరమైన ప్రజల వినియోగించుకునేందుకు ఆర్‌ఎంపిల సాయం ఎంతో అవసరమన్నారు సదస్సులో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎన్. విజయసాగర్‌బాబు, ఆర్‌ఎంపిల సంఘం అధ్యక్షులు పి.సత్యనారాయణ, సాంబశివరావు పాల్గొన్నారు.



గ్రామీణులను చైతన్య పరిచేందుకు 'మేలుకొలుపు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల పరంగా ఎస్టిలకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. స్థానిక సుగాలి కాలనీలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ మాట్లాడుతూ నాడు జగన్ గద్దెనెక్కడం కోసం ఎన్ని కల్లో బిసి, సామాజిక వర్గీయులకు హామీలు ఇచ్చి ఎస్టికు నష్టం జరిగే విధంగా జీవో నెంబర్ 52ను జారీ చేశారని విమర్శించారు. ఈ విష యమై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను చైతన్య పరిచేందుకు 'మేలు కొలుపు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ నెల15న బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని వారి స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఇందులో భాగంగా అన్ని గ్రామీణ ప్రాంతాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ముందుగా చిలకలూరిపేట నియోజకవర్గం, తదుపరి పల్నాడులోని ఎస్టి ప్రాంతాల్లో పర్య టించిన తర్వా నర్సరావుపేట లో భారీ బహిరంగ సభ నిర్వ హిస్తామన్నారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక పట్టణ గౌరవ అధ్యక్షులు బాణావతు దుర్గా నాయక్ పాల్గొన్నారు.

నైస్ ఆర్ఫన్ స్కూల్‌కు జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి - నాదెండ్ల



నైస్ ఆర్ఫన్ స్కూల్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. మండలంలోని మైనంపాడులో ఉన్న నైస్ స్కూల్ లో రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాన్ సైదా పాల్గొని మాట్లాడారు. రోటరీ క్లబ్ విజ్ఞప్తి మేరకు నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని జాన్ సైదా అంద జేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రాజశేఖరరెడ్డి, స్థానిక క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవయ్య, రంగానాయక్, అలంగార్ మోహన్, కౌన్సిలర్ జలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -కారెంపూడి

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగు తుందని గ్రంథాలయ శాఖాధికారి పి. వేణ గోపి ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన, పుస్తకాల ప్రాముఖ్యత, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు, 16న గ్రంథాలయ ఉద్యమంలో త్యాగాలు చేసిన ప్రముఖులను స్మరించుకోవడం,17న కవి సమ్మేళనం,18న విద్యార్థినీవిద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, మ్యూజి కల్ చైర్స్ పోటీలు, 19న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దిశా చట్టంపై అవ గాహన, మహిళా సాధికారతపై చర్చ, 20న వారోత్సవాలు ముగింపు సందర్భంగా పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతి ప్రదానం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. వారోత్సవాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



గ్రంథాలయ వారోత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న ఈపూరు సర్పంచ్, గ్రామస్తులు

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ.ముప్పాళ్ళ, ఈపూరు శాఖ గ్రంథాలయాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 55వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వాహకులు ఎస్. నాగలక్ష్మి, గంటా శ్రీనివాసరావు తెలిపారు.

ఈపూరు శాఖా గ్రంథాలయంలో సర్పంచ్ పల్ల మీసాల చెంచయ్య గోడ ప్రతులను, గ్రామస్తులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం గ్రంథాలయ నిర్వాహకులు మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా 14 వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేస్తామన్నారు.

రూ. 2,800 కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి : ఎమ్మెల్యే కాసు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల



గురజాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఆదివారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ప్రతి పక్షం టిడిపి నాయకులు హాజరు కాలేదు. వామపక్ష నాయకులు హాజరయ్యారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ నలభై నెలల్లో రూ. 2,800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లిలో రూ.384 కోట్లతో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ అండ్ హస్పటల్ నిర్మించబోతున్నామని, బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం రూ.82 కోట్లు ఖర్చు చేశామన్నారు. పిడుగురాళ్లలోని ఆటోనగర్ నిర్మాణం కోసం మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, పిడుగురాళ్ల పట్టణంలోని పదిహేను వేల ఇళ్లకు మంచినీటి కనెక్షన్లను రూ. 120 కోట్లతో చేపట్టామని, సిసి రోడ్ల నిర్మాణం, అర్బన్ హెల్త్ సెంటర్ లకు రూ.16 కోట్లు ఖర్చు చేశామన్నారు. బుగ్గ వాగు నుండి 57 గ్రామాలకు వాటర్ గ్రిడ్ కింద రూ.211 కోట్లు, దాచేపల్లి-మాచర్ల హైవే వయా గురజాల మీదుగా వెళ్లే రహదారికి రూ.394 కోట్లు,గురజాలలో కమ్యూ నిటీ హాలు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.66 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన ధైర్యమని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని నిరూపించడానికి అన్ని పార్టీలకు ఆహ్వానం పంపామని, తాము అధికారంలో ఉన్నామని బహిరంగ చర్చ పెట్టలేదని అన్నారు. 2014 నుండి 2019 వరకు టిడిపి అధికారంలో ఉన్నప్పడు నియోజకవర్గంలో ఒక్క హాస్పిటల్ కానీ పాఠశాల, కళా శాలను నిర్మించలేదని, సాగునీటి పథకం, మంచినీటి పథకం కానీ చేపట్టలేకపోయారని ఎమ్మెల్యే విమర్శించారు.

ఉన్నత స్థితికి చేర్చేది విద్య

ప్రజాశక్తి-ముప్పాళ్ల



మండలంలోని మాదలలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల లో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత భారత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర సిటి స్మాల్ కాజెస్ కోర్టు సూపరింటెండెంట్ పీవీపీ అంజనీకుమారి మాట్లాడుతూ విద్యార్థులు అంటే వెలిగే దీపాలు , వికసించే పువ్వులని అన్నారు. అనంతమైన అవకాశాలు కలిగిన సమాజంలో ఉన్నామని, ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చేది విద్య ఒక్కటేనన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన మహాత్మ జ్యోతిబాపూలే అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపల్ నారాయణస్వామి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అంకితభావంతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మీ జీవితంలో అద్భుత విజయాలను సాధించగలరన్నారు. అనంతరం పదవతరగతి విద్యా ర్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.బుల్లిబాబు, ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యపాన నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్



సభలో మాట్లాడుతున్న రాష్ట్ర మద్యపాన విమోచన కమిటీ చైర్మన్ ఎన్.లక్ష్మణ్‌రెడ్డి

జన విజ్ఞాన వేదిక (జెవివి)17వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఆదివారం స్థానిక ప్రగతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ సభలకు సంఘం పట్టణ అధ్యక్షులు, న్యాయవాది ఎం.ఏడు కొండలు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి రాష్ట్ర మద్యపాన విమోచన కమిటీ చైర్మన్ ఎన్.లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయని, మద్యపాన నిర్మూలనకు జన విజ్ఞాన వేదిక లాంటి సంస్థలు పని చేయాలన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి జంపా కృష్ణకిషోర్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక చేపట్టిన అనేక కార్యక్రమాలను పలువురు ముఖ్యమంత్రులు అనుసరించి మంచి ప్రయోజనాలు సాధించారన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుగాలి గోపాల నాయక్ మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలను విజ్ఞానం అనే చైతన్యంతో పారద్రోలాల న్నారు. ఈ సందర్భంగా మేజిక్ షో నిర్వహించారు.అనంతరం 'రాజ్యాంగం హక్కులు' అంశంపై వ్యాసరచన పోటీల్లో గెలు పొందిన ముగ్గురు విద్యార్థులకు సైకిళ్లను బహూకరిం చారు.

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా సైదులు

ప్రజాశక్తి -మాచర్ల

బీసీ సంక్షేమ సంఘం మాచర్ల నియోజకవర్గం అధ్యక్షునిగా పట్టణానికి చెందిన గుండాల సైదులు నియమితులయ్యారు. ఆదివారం ఆ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఓర్సు బాలవీరస్వామి నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు.

పేదోళ్ల సొంతింటి కల నెరవేరుస్తాం

ప్రజాశక్తి - పెదకూరపాడు

పేదవాళ్ల సొంతింటి కల తీర్చడానికి సిఎం జగన్ మోహన్ రెడ్డి మహాయజ్ఞం చేస్తున్నారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తరాలు మారినా మారని పేదల తలరాతలను దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా మూడేళ్లలో జగన్ మార్చారని ప్రశంసించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేరాలని కంకణం కట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం, అర్హులకు లేదనకుండా ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30.25 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని, ఇందులో ఇప్పటికే 21.25 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, 9 లక్షల ఇళ్లు కూడా వివిధ పథకాల ద్వారా విడతల వారీగా ప్రభుత్వం చేపడుతోందన్నారు.జగనన్న కాలనీలపై టీడీపీ, జనసేన అనవసర రాద్ధాంతం చేస్తు న్నాయని ఎమ్మెల్యే విమర్శించారు.

మృతురాలి కుటుంబానికి బ్రహ్మారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-విజయపురిసౌత్



మాచర్ల మండలం చింతల తండా గ్రామంలో శుక్రవారం మరణించిన రమావత్ మల్లమ్మ కుటుంబాన్ని మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. ముందుగా మల్లమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వీరాస్వామి యాదవ్, పల్నాడు జిల్లా ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.



వైసిపి నాయకులను నిలదీయండి: ప్రత్తిపాటి

ప్రజాశక్తి - యడ్లపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు.. అనే కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టిందని తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. మండలంలోని చెంఘిజ్‌ఖాన్‌పేటలో గ్రామ టిడిపి నాయకుల ఆధ్వ ర్యంలో ఆదివారం బాదుడే బాదుడు కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు అధికార వైసిపి ప్రజా వ్యతిరేక పాలన గురించి ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ, చెంఘిజ్‌ఖాన్‌పేటలో అర్హులకు పెన్షన్లు ఇవ్వలేదని, 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు ఈ గ్రామానికి వచ్చినప్పుడు వారిని నిల దీయాలన్నారు. స్థానిక మంత్రి కొండవీడు, కోటకు వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామంటూ ఫోటోలు దిగడం, వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచా రం చేసుకోవడం తప్ప ఒక్క రూపాయి అభివృద్ధి కూడా అక్కడ జరగలేదన్నారు.


ఉపకారవేతనాలు అందుకున్న విద్యార్థులతో వడ్లమూడి చారిటీస్ బృందం

విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేత

ప్రజాశక్తి-తెనాలి

ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ప్రతి ఏటా ఉపకార వేతనాలు అందించి, చదువులో ప్రోత్సహిస్తున్నట్లు వడ్లమూడి కోటయ్య చారిటీస్ చైర్మన్ వడ్లమూడి గోవర్ధనావు చెప్పారు. స్థానిక కొత్తపేట ఎన్‌జిఓ కల్యాణ మండపంలో ఆదివారం ట్రస్టు తరఫున ఎంపిక చేసిన ప్రతిభావంతులైన విద్యార్థులు 80 మందికి రూ.13.5లక్షలు ఉపకార వేతనాలను అందించారు. డాక్టర్ భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ఉపకరా వేతనాల ద్వారా ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. విశ్రాత శాస్త్రవేత్త డాక్టర్ సివి సత్యనారాయణ, గుంటూరుకు చెందిన ఆడిటర్ నంబూరి శివరాకృష్ణ ట్రస్టు సేవలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులువి.బసవప్రసాద్,వి.బసవారావులు పాల్గొన్నారు.

తెనాలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో ప్రజల నుంచి వస్తున్న పిర్యాదుల మేరకుగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో కొన్ని మార్పులు జరిగాయని, దానికి ప్రజలు సహకరించాలని ట్రాఫిక్ ఎస్ఐ జోగిశ్రీనివాస్ కోరారు. ముఖ్యంగా ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకూ భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించేదిలేదన్నారు. అయితే స్టేట్ హైవే తెనాలి-మంగళగిరి రోడ్, తెనాలి-నారాకోడూరు రోడ్, తెనాలి-చందోలు రోడ్‌లో ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. అత్యావసర సరకు రవాణా అంటే పాలు, కూరగాయలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా వాహనాలకు ఆంక్షల్లో సడలింపు ఉందన్నారు. ప్రజలు, వాహనదారులు మార్పును గమనించి, పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు.



కీ బోర్డ్ ప్లేయర్ సైదులుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

శకపురుషుని శతజయంతి వేడుకల్లో భాగంగా ఏడాది పాటు నిర్వహించతలపెట్టిన ఉత్సవాల్లో ఆదివారం స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ హాల్లో 'ఎన్టీఆర్ అభ్యర్థుల ఎంపిక, వారిని గెలిపంచుకున్న విదానం' అంశంపై చర్చ జరిగింది. అమృతలూరు మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ముఖ్యవక్తగా పాల్గొని రాజకీయంగా ఎన్టీఆర్ తీసుకున్న ప్రతి నిర్ణయం ఆదర్శనీయమేనన్నారు. అలాగే సోమవారం నుంచి శుక్రవారం వరకూ జరుగుతున్న ఉచిత చలనచిత్ర ప్రదర్శనపై కూడా చర్చించారు. అనంతరం కళాకారుల సత్కారాల పండుగలో ప్రముఖ కీబోర్డు ప్లేయర్ సైదులును సత్కరిచారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎం. కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు కొనసాగించాలి : సిఐటియు

ప్రజాశక్తి - తాడేపల్లి


మాట్లాడుతున్న సిహెచ్.భుజంగరావు, వేముల దుర్గారావు

కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమబోర్డు కొనసాగించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. ఆదివారం తాడేపల్లి పట్టణ భవన నిర్మాణ కార్మికసంఘం 4వ మహాసభ సుందరయ్యనగర్ బత్తుల రాజు భవనం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగినసభకు సిహెచ్.భజంగరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ సంక్షేమబోర్డు నిధులను కార్మిక కుటుంబాలకే వినియోగించాలని కోరారు. ప్రభుత్వాలు కార్మికులు పైసా పైసా కూడబెట్టిన సంక్షేమబోర్డు నిధులను పక్కదారి పట్టించడం సరైనది కాదన్నారు. ఇసుక కొరత వలన భవన నిర్మాణ కార్మికులకు పనిదినాలు తగ్గాయని చెప్పారు. నేటికి ఇసుక అందుబాటులోకి రాగా బిల్డింగ్ మెటీరియల్ ధరలు పెరిగి నిర్మాణరంగం కుదేలైందని ఆందోళన వెలిబుచ్చారు. భవన నిర్మాణ కార్మికులు సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సమావేశంలో సిహెచ్ .భుజంగరావు, కొట్టే కరుణాకరరావు, పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు సిహెచ్. భుంజంగరావు, అధ్యక్షులు ఇసుకపల్లి ఇస్సాకు, ప్రధాన కార్యదర్శి కోటా బాబురావు, సహాయ కార్యదర్శి బి.చంద్రశేఖర్, కోశాధికారి దర్శి దుర్గారావులతోపాటు మరో 9మందితో కమిటీ ఏర్పాటైంది.

ఆహార నియమాల్లో జాగ్రత్తలు పాటిస్తే కీళ్ల సమస్యలు దూరం

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న డాక్టర్ సుబ్రహ్మణ్యం

చిన్న వయస్సు నుండే ఆహార నియమాలు, వ్యాయామం విషయాల్లో తగు జాగ్రత్తలు పాటిస్తే కీళ్ల సమస్యలను నియంత్రించుకోవచ్చని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు, సంజీవని హాస్పిటల్ ఎండి డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం అరండల్ పేటలోని అవగాహన కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్య సభలో ఆయన మాట్లాడుతూ పెద్దలలో ఎముకల అరుగుదల, ఎముకలు మొత్తబడటం లాంటి వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయన్నారు. ఎముకల అరుగుదల, జన్యుపరంగా దొడ్డి కాళ్ల వల్ల జరుగుతుందన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ, బరువును అదుపులో ఉంచుకుంటూ వ్యాయామం చేస్తూ అరుగుదల సమస్యను నియంత్రించుకోవచ్చన్నారు. ఎముకలు మెత్తబడటాన్ని ఆస్టియోపోరోసిస్ అంటారని, క్యాల్షియం డి-విటమిన్ లోపం వల్ల ఈ వ్యాధి సంభవిస్తుందన్నారు. స్త్రీలలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. అనంతరం అవగాహన సభ్యులు డాక్టర్ సుబ్రహ్మణ్యంను సన్మానించారు. సభకు పి.భాస్కరరావు అధ్యక్షత వహించగా, అంజిరెడ్డి, సుబ్రహ్మణ్యం, కెవిఆర్ రెడ్డి, పాల్గొన్నారు.

టిడిపి, జనసేన దుష్ప్రచారాలు మానాలి

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

ప్రతిపక్ష పార్టీలైన తెదేపా జనసేన రాజకీయ కుట్రలతో చేస్తున్న ద్రుష్పచారాల మానుకోవాలని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మండిపడ్డారు. ఆదివారం పొన్నూరు వైసిపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, గృహాలు అందజేస్తున్న జగనన్న పారదర్శక పాలనను విమర్శిస్తున్న ప్రతిపక్షాలను తీరును ఆయన దుయ్యబట్టారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి పనులను పారదర్శకతతో జగనన్న ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల, ఆకుల వెంకటేశ్వరరావు అంబటి వెంకటేశ్వరావు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను ఎమ్మెల్యేలు వినడం లేదు

మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం కరపత్రాలు పంపిణీకే ఎమ్మెల్యేలు పరిమితం అవుతున్నారని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. ఆదివారం గుంటూరులోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వివిధ పథకాల్లో లబ్ధిపొందిన వారికి సిఎం ఫొటోలతో కరపత్రాలిచ్చి సరిపెడుతున్నారని, ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. స్థానిక సమస్యలపై ఎవరైనా మాట్లాడితే వారికి పథకాలు ఆపేస్తారని భయ పెడుతున్నారని, సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజల సతమతమవుతున్నారని ఆరోపించారు. ధరల స్థిరీకరణ నిధికి రూ.3 వేలు కోట్లు కేటాయిస్తామని జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ధాన్యం రైతులకు కనీస మద్ధతు ధర రావడం లేదని, వీటి కోసం రైతుల తరుపున పోరాడతామని చెప్పారు.

ఇంటింటికీ తాగునీటి సరఫరా

ప్రజాశక్తి-ఫిరంగిపురం

పల్లెల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకంలో ఇంటింటికి తాగునీరు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే, వైసిపి అధికార ప్రతినిధి ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఆదివారం ఫిరంగిపురం గ్రామంలో రూ. 70 లక్షలతో జలజీవన్ మిషన్ పథకానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకుందన్నారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) అధికారులు ఈ పనులు చేపడుతున్నారన్నారు. గ్రామంలోని అన్ని కుటుంబాలకు కులాయి కనెక్షన్ ఇవ్వడం ఈ పథకం లక్ష్యమన్నారు. అవసరమైన చోట అదనపు బోర్లు, తాగునీటి ట్యాంకులు, అదనపు పైప్‌లైన్‌లు వేస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ పనులను మూడు దశలుగా విభజించారని వివరించారు. జలజీవన్ మిషన్ పథకాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం పెంచడానికి విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఇందులో 25 శాతం మహిళలు, వార్డు మెంబర్లకు, 50 శాతం వెనకబడిన తరగతుల వారికి సభ్యులుగా అవకాశం కల్పించారన్నారు. వీరికి అవసరమైన శిక్షణ ఇచ్చి తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వాటి సమగ్ర వినియోగంపై దృష్టిసారించేలా చూడనున్నట్టు తెలిపారు.

తాగునీటి చెరువులోని వ్యర్థాలు తొలగించాలి

గ్రామంలోని తాగునీటి చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అధికారులను ఆదేశించారు. గ్రామంలోని చెరువును ఆమె పరిశీలించారు. చెరువులో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన వ్యర్థాలను ఆలస్యం చేయకుండా శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



మిశ్రమ పంటలే లాభదాయకం

ప్రజాశక్తి- గుంటూరు:మిశ్రమ పంటలే లాభదాయకం అని ప్రముఖ సేంద్రియ రైతు ఏడుకొండలు పేర్కొన్నారు.ఆదివారం రైతు నేస్తం పౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ సాగు, బహుళ అంచెలసాగు, సేంద్రియ సాగులో ఉపయోగించే వివిధ రకాల కషాయలు, ద్రావణాలపై జరిగిన 251వ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో రైతులు మిశ్రమ పంటలు లేదా అంతర పంటల విధానాన్ని అమలు పరచేవారని, కాని వ్యవసాయంలో అనేక మార్పులు సంభవించి పంటల సాగులో రసాయనాలు వినియోగించడంతో పాటు మిశ్రమ పంటల విధానాన్ని పక్కకు నెట్టి ఏకపంట విధానానికి రైతులు అలవాటు పడ్డారన్నారు. దీంతో ఏకపంట విధానంలో పంట నష్టపోతే ప్రత్నామ్నాయ ఆదాయ వనరులు లేక రైతు ఆర్థికంగా దెబ్బతింటున్నాడని తెలిపారు. దీనికి పరిష్కారంగా రైతులు తిరిగి అంతర పంటలు లేదా మిశ్రమ పంటల విధానాలను అమలు చేయగలిగితే ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని అన్నారు. అనతరం హాజరైన రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రైతు పౌండేషన్ చైర్మన్ వై. వెంకటేశ్వరరావు, రైతునేస్తం ఫౌండేషన్ సీఈఓ సాంబశివరావు, ,రైతులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ పేద అనాథల మాత సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లింగినేని శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులు సాదరబోయిన నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి చెన్నుబోయిన వెంకట నరసయ్య, కోశాధికారి యన్నం శివనాగేశ్వరరావు, ఎస్. శ్రీనివాసరావు, జలసూత్రం వెంకటేష్, జె. రోహిత్, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.


శిభిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ బి.విజయచైతన్య

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తెనాలి:విజయవాడకు చెందిన మెడ్‌స్టార్ హాస్పిటల్ బ్రాంచిని పట్టణంలో ప్రారంభిస్తున్న నేపధ్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక లవకుశలు పాత వైద్యశాల భవనంలో మెడ్ స్టార్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బి.విజయచైతన్య ప్రారంభించారు. పలువురు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయనతో పాటు పలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు చెందిన వైద్య బృందం పాల్గొని కార్డియాలజి, న్యూరాలజి, ఊపిరితిత్తుల సంబందిత వ్యాధులకు చికిత్స అందించారు. గుండె సంబంధిత ఇసిజి, 2డిఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. తెనాలి పరిసర ప్రాంత ప్రజలు శిభిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు డాక్టర్ విజయచైతన్య తెలిపారు.



ఎంపికైన లిఫ్టర్లతో పుల్లేశ్వరరావు, కోచ్‌లు

కామన్వెల్త్ పోటీలకు ఇద్దరు లిఫ్టర్లు

ప్రజాశక్తి - మంగళగిరి

న్యూజిలాండ్‌లో ఈనెల 24వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ వరకూ నిర్వహించే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు గుంటూరు జిల్లా నుండి ఇద్దరు మహిళా పవర్ లిఫ్టర్లు ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.పుల్లేశ్వరావు ఆదివారం తెలిపారు. కామన్వెల్త్ స్థాయిలో సబ్, జూనియర్, సీనియర్ పవర్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ పోటీలు జరుగుతాయని, సబ్ జూనియర్ విభాగంలో నాగం జ్ఞాన దివ్య ప్లస్ 84 విభాగంలో, షేక్ సాది అల్మాస్ 57 కిలోల జూనియర్ విభాగంలో పాల్గొంటున్నారని తెలిపారు. కోచ్‌గా షేక్ సందాని, ఎమ్‌డి కమురుద్దీన్, పి.శిరీష వ్యవహరిస్తారని తెలిపారు. ఎంపికైన లిఫ్టర్లను అభినందించారు.

ఉద్యోగుల అక్రమాలను ఉపేక్షించం

- అవినీతికి పాల్పడితే వెంటనే కఠిన చర్యలు
- సహకార సంఘాల నుంచి విరివిగా రుణాలు
- మొండి బకాయిలు 2.67 శాతమే
- ప్రజాశక్తితో డిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు, వివిధ తరగతుల వారికి విరివిగా రుణాలు ఇస్తున్నట్టు బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (రాము) తెలిపారు. బ్యాంకులో రూ.5300 కోట్లు టర్నోవర్ జరుగుతోందని, రూ.1290 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని తెలిపారు. నిరర్థక ఆస్తుల విలువ 2.67 శాతంగా ఉందన్నారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలిపారు.



ఉమ్మడి జిల్లాలో 2022-23లో ఎన్ని రుణాలిచ్చారు.

పంట రుణాలు రూ.70 కోట్లు ఇచ్చాం. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.150 కోట్ల వరకు రుణాలు ఇచ్చాం. ఇతరులకు సహకార విద్యా జ్యోతి పథకం ద్వారా రూ.10 కోట్లు, వివిధ ప్రొఫెషనల్ కోర్సులకు రూ.30 లక్షలు రుణాలు ఇచ్చాం.

బ్యాంకు డిపాజిట్ల పెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు?

వివిధ తరగతుల వారిని బ్యాంకుల్లో డిపాజిట్లు చేస్తే జాతీయ బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఇస్తున్నాం. సీనియర్ సిటిజన్స్‌కు అదనపు వడ్డీ ఇస్తున్నాం. ప్రస్తుతం రూ.1290 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి.

రుణాలు ఎగవేత దారులు ఎంత మంది ఉన్నారు?

మొత్తం రుణాలు చెల్లించాల్సిన మొండిబకాయిలు 2.67 శాతం మాత్రమే ఉంది. మిగిలిన వారు రుణాలు ఎప్పటికప్పుడుచెల్లిస్తున్నారు.

ఉద్యోగుల చేతి వాటం పెరుగుతోందిగా?

ఉమ్మడి జిల్లాలో నకిలీ పాసు పుస్తకాలు, బోగస్ పత్రాలను ఇచ్చి రూ.10.95 కోట్ల రుణాలు పొందినట్టు గుర్తించాం. ఇందుకు బాధ్యులైన ఉద్యోగులు, అధికారులందర్నీ సస్పెండ్ చేశాం. 2016 నుంచి ఈ వ్యవహారం జరుగుతోంది. తమ హయాంలో ఈ అక్రమాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో రాజకీయ వత్తిళ్లు ఏమీలేవు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ దర్యాప్తు కూడా కొనసాగుతోంది.

ఇటీవల పలు బ్రాంచిల్లో అవినీతి ఆరోపణలు వచ్చాయి కదా?

వినుకొండ, పొన్నూరు, నగరం బ్రాంచిలో మేనేజర్లను, కొంత మంది సిబ్బందిని సస్పెండ్ చేశాం. నగరం బ్రాంచిలో మేనేజరు సొసైటీ సొమ్మును తన వ్యక్తిగత ఖాతాకు మళ్లించుకుంటే వెంటనే చర్యలు తీసుకున్నాం. వినుకొండలో రూ.కోటిన్నర స్వాహా చేస్తే మేనేజర్‌ను సస్పెండ్ చేశాం. పొన్నూరులో రూ.2.5 కోట్ల నిధుల దారిమళ్లింపుపైనా శాఖాపరమైన చర్యలు తీసుకున్నాం. తెనాలిలో నకిలీ బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు ఇచ్చిన అంశంపై విచారణ చేసి మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఆపరేటర్లను సస్పెండ్ చేశాం. సొమ్ము రికవరీ చేశాం.

అవినీతి వల్ల డిపాజిట్లపై ప్రభావం ఉందా?

అలాంటిదేమీ లేదు. బ్యాంకు డిపాజిట్లు ఏ మాత్రమూ తగ్గలేదు. ఖాతాదారులకు తగిన భరోసా ఇస్తున్నాం. ఎక్కడ తప్పు జరిగిందని తెలిసిన వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. సంబంధిత ఉద్యోగుల నుంచి రికవరీ చేస్తున్నాం. బ్యాంకు సొమ్ముకు ఎటువంటి నష్టమూ లేకుండా కఠినంగానే వ్యవహరిస్తున్నాం.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అంగన్వాడీలను కుదించే కుట్రలో ప్రభుత్వాలు

- ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ
- యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - నరసరావుపేట

ఐసిడిఎస్ లక్ష్యానికి నూతన విద్యా విధానం విరుద్ధమని నూతన, విద్యా వ్యవస్థకు తీరని నష్టమని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. జనాభా పెరుగుదల నేపథ్యంలో కొత్త అంగన్వాడీ కేంద్రాలు అవసరం కాగా, ఉన్న వాటిని కుదించే యోచనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలున్నాయని విమర్శించారు. యూనియన్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. తొలుత యూనియన్ జెండాను సుబ్బరావమ్మ ఎగురవవేశారు. అనంతరం ప్రసన్న, అహల్య అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థకు, ప్రజా పంపిణీ వ్యవస్థకు సరఫరా చేసే బియ్యం, కందిపప్పు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టమని పాలకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. కరోనా కాలంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు 10 కోట్ల మంది పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించారని, వ్యవస్థ నిర్వహణ, సిబ్బంది వేతనాలకు రూ.50 వేల కోట్లు అవసరం కాగా రూ.20265 కోట్లతో కేంద్రం సరిపెట్టిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా 33 వేల అంగన్వాడీ సెంటర్లను పాఠశాలల్లో విలీనం చేసేందుకు కేంద్రం కంకణం కట్టుకుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని అంగన్వాడీలే పెట్టుబడి పెట్టి నడిపిస్తున్నారని, అయినా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, కనీస వేతనాలు, బీమా సౌకర్యం, మెడికల్ సెలవులు మంజూరు చేయడంతోపాటు సంక్షేమ పథకాలనూ అంగన్వాడీలకు వర్తింప జేయాలని కోరారు. చనిపోయిన అంగన్వాడీల కుటుంబంలో ఒకరికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై పోరాటాలకు అంగన్వాడీలు సిద్ధంగా ఉండాలన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు వై.గోపాలరావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి సౌహార్థ సందేశాలిచ్చి పోరాటాలకు అండగా నిలుస్తామని చెప్పారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, మండల కార్యదర్శి సిలార్ మసూద్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, నాయకులు జి.ఉమశ్రీ, ఆంజనేయులు, అంగన్వాడీలు పాల్గొన్నారు. తొలుత కరోనా కాలంలో మృతి చెందిన అంగన్వాడీలకు నివాళులర్పించారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు అభ్యుద గీతాలు ఆలపించారు.



జెండాను ఆవిష్కరిస్తున్న సుబ్బరావమ్మ, ఇన్‌సెట్‌లో (నూతన అధ్యక్ష కార్యదర్శులు కె.మెటిల్డాదేవి, జి.మల్లీశ్వరి

నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో 34 మందితో యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.మెటిల్డాదేవి, కార్యదర్శిగా గుంటూరు మల్లీశ్వరి, కోశాధికారిగా ప్రసన్నతో పాటు 15 మందితో ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు.

ముస్లిముల అభ్యున్నతిని విస్మరించిన ప్రభుత్వాలు

ఆవాజ్ జిల్లా మహాసభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి - నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సాబ్జి

ముస్లిముల ఆర్థిక, సామాజికాభివృద్ధికి జస్టిస్ సచార్, జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అన్నారు. ఆదివారం స్థానిక సీతారాంనగర్‌లోని మెడికల్ రిప్రజెంటేటివ్స్ హాల్లో ఆవాజ్ జిల్లా 2వ మహాసభ ఎస్.ఎ.కె.జిలానీ అధ్యక్షతన నిర్వహించారు. సాబ్జి మాట్లాడుతూ ముస్లిమ్ మైనార్టీలను పాలకులు ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటు వారి అభ్యున్నతిని మాత్రం విమర్శించారని విమర్శించారు. జనాభాలో 14 శాతంగా ఉన్న ముస్లిములు విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక రంగాల్లో గతం కంటే వెనుకబాటుకు గురయ్యారని, కీలక రంగాల్లో ఒకటి రెండు శాతానికి పరిమితం అయ్యారని తెలిపారు. రాజకీయ రంగంలోనూ అదే పరిస్థితి నెలకొన్నదన్నారు. అన్యాక్రాంతమైన వక్ఫ్ భూముల్ని విడిపించి ముస్లిముల సంక్షేమానికి వినియోగించాలని, ప్రతి జిల్లాలో ఉర్దూ యూనివర్సిటీ, నియోజకవర్గంలో ఉర్దూ కాలేజీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. పాలకులు మత విధానాలు విడనాడాలని హితవు పలికారు. భవిష్యత్‌లో పర్యావరణ కాలుష్యం మానవ మనుగడకు పెను ప్రమాదంగా మారనుందని, దీనిపై దృష్టి సారించాలని సూచంచారు. బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ ఛైర్మన్ మొహిద్దీన్ మాట్లాడుతూ ముస్లిముల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమని, ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మన సమాజాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలో మతోన్మాద విధానాలు రెచ్చగొడుతోందని, దేశ లౌకిక తత్వాన్ని విచ్ఛిన్నం చేస్తోందని అన్నారు. ఎన్‌ఆర్‌సి, సిఎఎ వంటి చట్టాలు తీసుకొచ్చి మైనార్టీలపై దాడి చేస్తోందని విమర్శించారు. బిజెపి విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దేశ లౌకిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎ చిష్టీ మాట్లాడుతూ ముస్లిములకు రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్యా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.కె.బాషా, ఎస్.ఎ.కె.జిల్లాని ఎన్నికయ్యారు. సభలో జిల్లా నాయకులు సలీం, నగర నాయకులు ఖాసింవలి, ఖాసిం షహీద్ పాల్గొన్నారు.



అధ్యక్ష కార్యదర్శులు బాష, జిలాని

నేడు కౌలురైతు సంఘం జిల్లా మహాసభ

ప్రజాశక్తి-తెనాలి : ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం జిల్లా 3వ మహాసభ స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సోమవారం నిర్వహిస్తామని సంఘం జిల్లా అధ్యక్షులు టి.సురేష్ ఆదివారం తెలిపారు. భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలని, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మహాసభలో చర్చిస్తామని తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే మహాసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారని, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి హాజరవుతారని తెలిపారు.